నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
16 ఏప్రిల్ 2025
పేజీలు 8

జల దినోత్సవం

ఏటా మార్చి 22న ప్రపంచ జల దినోత్సవం నిర్వహిస్తారు. మంచినీటి ప్రాముఖ్యతను తెలియజేయడానికి, నీటి సుస్థిర నిర్వహణను పోత్సహించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకొంటారు. ఈ దినోత్సవ ఆలోచనను మొదటిసారి 1992లో రియో డి జనీరోలో జరిగిన ఐక్యరాజ్యసమితి పర్యావరణం, అభివృద్ధి సమావేశంలో ప్రవేశపెట్టారు. మొదటి దినోత్సవాన్ని 1993లో నిర్వహించారు. ఈ సంవత్సరం 32వ ప్రపంచ జల దినోత్సవం. ఈ ఏడాది థీమ్ 'హిమానీనద సంరక్షణ'.

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం- 2025

వ్యవసాయం, అనుబంధ రంగాలు

- ప్రస్తుత ధరల ప్రకారం 2024-25 తెలంగాణలో వ్యవసాయం, అనుబంధ రంగాల జీఎస్‌వీఏ (స్థూల రాష్ట్ర విలువ జోడింపు) రూ. 2,22,308 కోట్లుగా ఉంది.
- 2023-24లో పీరియాడికల్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్‌ఎఫ్‌ఎస్) నివేదిక ప్రకారం తెలంగాణలోని గ్రామీణ జనాభాలో 54.9 శాతం మంది వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నారు.
- బడ్జెట్ 2023-24లో వ్యవసాయానికి రూ. 29,834 కోట్ల నుంచి 2024-25లో రూ. 51,463 కోట్లకు గణనీయంగా పెరిగింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం బడ్జెట్ వ్యయంలో ఈ రంగానికి 20.2 శాతం కేటాయించింది. ఇది ఇతర రాష్ట్రాలు కేటాయించిన సగటు కంటే దాదాపు 4 రెట్లు ఎక్కువ.
- 2024-25లో ముందస్తు అంచనా ప్రకారం ప్రస్తుత ధరల వద్ద పంటల జీఎస్‌వీఏ రూ. 1,06,708 కోట్లు. 6.7 శాతం వృద్ధి పెరుగుదల నమోదు చేసింది.

ప్రస్తుత ధరల వద్ద రంగాల వారీగా తెలంగాణ జీఎస్‌వీఏ (2024-25)లో వివిధ రంగాల వాటా

ప్రాథమిక రంగం- 17.3 శాతం
ద్వితీయ రంగం- 16.4 శాతం
తృతీయ రంగం- 66.3 శాతం

ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జీఎస్‌వీఏలో వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా

పంటలు-	48 శాతం
పశుసంపద-	46.3 శాతం
అడవులు, కలప-	2.6 శాతం
మత్స్య ఉత్పత్తులు-	3.1 శాతం

2024-25లో ప్రస్తుత ధరల ప్రకారం వ్యవసాయ అనుబంధ రంగాల వృద్ధి రేటు

పంటలు-	6.7 శాతం
పశుపోషణ-	6.1 శాతం
అడవులు, కలప-	-1.4 శాతం (రుణాత్మకం)
మత్స్య ఉత్పత్తులు-	4.8 శాతం

తెలంగాణ భూ వినియోగం

- తెలంగాణ రాష్ట్రం 276.96 లక్షల ఎకరాలకు (112.08 లక్షల హెక్టార్లు) పైగా భౌగోళిక విస్తీర్ణంతో దేశంలో 11వ అతిపెద్ద రాష్ట్రం. రాష్ట్రంలోని మొత్తం భూ విస్తీర్ణంలో 49.64 శాతం నికర సాగు విస్తీర్ణం కాగా 24.69 శాతం అటవీ విస్తీర్ణం ఉంది. వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగించే భూమి 7.62 శాతం, బీడు భూమి 5.78 శాతం, బంజరు, సాగు చేయని భూమి 5.42 శాతం. మిగిలిన భూమి శాశ్వత పచ్చిక బయళ్లు, గడ్డి భూముల కింద ఉంది.

వ్యవసాయ కమతాలు

- తెలంగాణ రాష్ట్రంలో మొత్తం భూ కమతాల సంఖ్య- 70.60 లక్షలు
- రాష్ట్రంలో భూ కమతాల విస్తీర్ణం- 63.12 లక్షల హెక్టార్లు
- రాష్ట్రంలో సగటు కమతాల పరిమాణం- 0.89 హెక్టార్లు
- రాష్ట్రంలో ఉపాంత (సన్నకారు), చిన్న రైతులు- దాదాపు 91.4 శాతం (4.94 ఎకరాల కంటే తక్కువ).
- ఈ రైతులు 68.2 శాతం (విస్తీర్ణం 43 లక్షల హెక్టార్లు) ఉన్నారు.
- దిగువ మధ్య, మధ్య, పెద్ద రైతులు వరుసగా 7.1 శాతం, 1.4 శాతం, 0.1 శాతం భూ కమతాలను కలిగి ఉన్నారు. వరుసగా 20.5 శాతం, 8.7 శాతం, 2.6 శాతం విస్తీర్ణంలో ఉన్నారు.

రాష్ట్రంలో మొత్తం నిర్వహణలో ఉన్న కమతాలు, విస్తీర్ణంలో వివిధ కేటగిరీ కమతాల కింద ఉన్న కమతాలు, విస్తీర్ణం వాటా

రకం	2015-16 వ్యవసాయ గణన	2021-22 వ్యవసాయ గణన
1) ఉపాంత కమతం	64.60 శాతం	68.7 శాతం
2) చిన్న కమతం	23.70 శాతం	22.7 శాతం
3) దిగువ మధ్య కమతం	9.5 శాతం	7.1 శాతం
4) మధ్య కమతం	2.1 శాతం	1.4 శాతం
5) పెద్ద కమతం	0.2 శాతం	0.1 శాతం

- 2015-16లో భూ కమతాల సంఖ్య 59.48 లక్షలు ఉండగా 2021-22లో భూ కమతాల సంఖ్య 70.60 లక్షలకు పెరిగింది.
- షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) జనాభా 13.9 శాతం కమతాలను కలిగి ఉంది. ఇది మొత్తం విస్తీర్ణంలో 9.7 శాతం ఉంటుంది. షెడ్యూల్డ్ తెగల జనాభా 11.8 శాతం వ్యవసాయ కమతాలను కలిగి ఉంది. ఇది మొత్తం విస్తీర్ణంలో 11.9 శాతం వర్తిస్తుంది. 74.3 శాతం కమతాలు ఇతర వర్గానికి చెందినవారు. ఇది 78.2 శాతం విస్తీర్ణం లో ఉంది.

భూ కమతాల సగటు పరిమాణం

అత్యధికంగా ఉన్న 5 జిల్లాలు

1) ఆదిలాబాద్- 1.53 హెక్టార్లు
2) కుమ్రం భీం ఆసిఫాబాద్- 1.39 హెక్టార్లు
3) భద్రాద్రి కొత్తగూడెం- 1.30 హెక్టార్లు
4) జోగులాంబ గద్వాల- 1.08 హెక్టార్లు
5) నారాయణపేట- 1.03 హెక్టార్లు

అత్యల్పంగా ఉన్న 5 జిల్లాలు

33) మెదక్- 0.60 హెక్టార్లు
32) కామారెడ్డి- 0.73 హెక్టార్లు
31) వరంగల్- 0.74 హెక్టార్లు
30) కరీంనగర్- 0.75 హెక్టార్లు
29) హనుమకొండ- 0.75 హెక్టార్లు

వర్షపాతం

- తెలంగాణలో 2024-25లో (2025, ఫిబ్రవరి వరకు) 1049.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. ఇది సాధారణ వర్షపాతం కంటే 22 శాతం అదనంగా నమోదయ్యింది. రాష్ట్ర సాధారణ వర్షపాతం 1019 మి.మీ.
- రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 14 జిల్లాలో 71 శాతం నుంచి 20 శాతం వరకు అధిక వర్షపాతం నమోదయ్యింది. దీనిలో నారాయణపేట 71 శాతం, వనపర్తి 68 శాతం, మహబూబ్‌నగర్ 60 శాతం, నాగర్‌కర్నూలు 54 శాతం.
- 0 నుంచి 19 శాతం వరకు వర్షపాతం 10 జిల్లాల్లో నమోదయ్యింది. మంచిర్యాల 0 శాతం, ఆదిలాబాద్ 1 శాతం, కామారెడ్డి 6 శాతం అత్యల్ప వర్షపాతం నమోదయ్యింది.

ప్రధాన పంటల ఉత్పత్తి

- 2023-24లో ఆహారధాన్యాల ఉత్పత్తి 207.95 లక్షల టన్నులుగా నమోదు కాగా 2024-25లో 214.32 లక్షల టన్నులుగా నమోదయ్యింది (ముందస్తు అంచనా ప్రకారం).
- 2023-24లో పప్పుధాన్యాల ఉత్పత్తి 3.61 లక్షల టన్నుల నుంచి 2024-25లో 4.28 లక్షల టన్నుల ఉత్పత్తిగా నమోదయ్యింది. మొత్తంగా ఒక సంవత్సర కాలంలో 18.6 శాతం వృద్ధి పెరిగింది.
- 2023-24లో వరి ఉత్పత్తి 174 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదు కాగా 2024-25లో 179 లక్షల మెట్రిక్ టన్నులుగా ముందస్తు అంచనాగా నమోదయ్యింది.
- 2023-24లో పత్తి ఉత్పత్తిలో 26 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదు కాగా 2024-25లో 28 లక్షల మెట్రిక్ టన్నులుగా ముందస్తు అంచనాగా నమోదయ్యింది.

2023-24 యాసంగి మొత్తం సాగు విస్తీర్ణంలో వరి 75.6 శాతం వాటా కలిగి ఉంది. ఇది గతేడాది 76.66 శాతం కంటే కొంచెం తక్కువ. మక్కల వాటా 2023-23లో 8.7 శాతం నుంచి 2023-24లో 9.80 శాతం పెరిగింది.

పంటల సాంద్రత (క్రాపింగ్ ఇంటెన్సిటీ)

- స్థూల పంటల విస్తీర్ణం, నికర పంటల విస్తీర్ణాల మధ్య గల నిష్పత్తిని పంటల సాంద్రత అంటారు.
- వ్యవసాయ రంగ సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఉపయోగపడే సూచికగా ఉంటుంది.
- ఒక సంవత్సరంలో ఒకే వ్యవసాయ క్షేత్రం నుంచి అనేక పంటలను పండించడం పంటల సాంద్రతను సూచిస్తుంది.

సాధారణ రాష్ట్రాల్లో 2022-23లో పంటల సాంద్రత కింది విధంగా ఉంది.

పంజాబ్- 202.2
పశ్చిమ బెంగాల్- 191.2
మధ్యప్రదేశ్- 190
హర్యానా- 185.5
ఉత్తరప్రదేశ్- 175.2
తెలంగాణ- 157.3
ఇండియా- 155.9
మహారాష్ట్ర- 153.9
రాజస్థాన్- 152.9
బిహార్- 142.2
తమిళనాడు- 132.7
కర్ణాటక- 132.1
కేరళ- 126.5
ఛత్తీస్‌గఢ్- 121.8
జార్ఖండ్- 119.9
ఆంధ్రప్రదేశ్- 117.8
ఒడిశా- 117.4
గోవా- 114.4

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2022-23 లో పంటల సాంద్రత 157.3 గా నమోదయ్యింది.

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఎకానమీ

అత్యధిక పంట సాంద్రత గల మొదటి 5 జిల్లాలు

1) ములుగు- 293
2) నిజామాబాద్- 197
3) కరీంనగర్- 190
4) నిర్మల్- 190
5) పెద్దపల్లి- 190

తక్కువ పంట సాంద్రత గల చివరి 5 జిల్లాలు

1) వికారాబాద్- 114
2) జోగులాంబ గద్వాల- 116
3) నాగర్‌కర్నూలు- 120
4) నారాయణ పేట- 121
5) కుమ్రం భీం ఆసిఫాబాద్- 129

ప్రధాన పంటల ఉత్పత్తి

2023-24, 2024-25 సంవత్సర కాలాల్లో ప్రధాన పంటల దిగుబడి (కేజీ/ఎకరం)

పంట	2023-24	2024-25
1) వరి	2,209	2,166
2) మక్కలు	2,295	2,405
3) కందులు	329	323
4) శనగలు	682	627
5) పత్తి	586	628
6) వేరుశనగ	991	970
7) నువ్వులు	299	303
8) సోయాబీన్	600	735
9) జొన్నలు	887	772
10) పెసర	309	261
11) మినుములు	498	350
12) పొద్దు తిరుగుడు	687	664
13) కుసుమ పువ్వు	443	402

వ్యవసాయ రుణాలు

- 2024-25 వ్యవసాయ రంగానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం- రూ. 1,52,052 కోట్లు. దీనిలో
- రూ. 90,795 కోట్లు పంట రుణాలకు,
- రూ. 32,859 కోట్లు వ్యవసాయ టర్మ్ రుణాలకు,
- రూ. 28,399 కోట్లు వ్యవసాయ మౌలిక సదుపాయాలు, అనుబంధ కార్యకలాపాలకు కేటాయించారు.
- 2024, డిసెంబర్ నాటికి వ్యవసాయ రంగానికి రూ. 1,08,754 కోట్లు ఇప్పటికే పంపిణీ అయ్యాయి. మరిన్ని రుణాలు మంజూరు చేస్తారు.
- 2023-24లో వ్యవసాయ రంగ రుణాలకు రూ. 1,12,764 కోట్లు కేటాయించగా, 2024-25లో వ్యవసాయ రంగ రుణాలకు రూ. 1,52,052 కోట్లు కేటాయించారు.
- అంటే గత కేటాయింపుల కంటే 35 శాతం గణనీయంగా రుణాలు పెరిగాయి.

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకానమీ ఫ్యాకల్టీ
హైదరాబాద్
9866709280

సాగు విస్తీర్ణం

- వానకాలంలో (ఖరీఫ్) 2023-24, 2024-25లో తెలంగాణలోని ప్రధాన 5 పంటల కింద స్థూల విత్తన విస్తీర్ణ శాతం కింది విధంగా ఉంది.

సం..	వరి	పత్తి	మక్కలు	కందులు	సోయాబీన్
2023-24	46.89 శాతం	31.95 శాతం	3.79 శాతం	3.11 శాతం	3.19 శాతం
2024-25	47.84 శాతం	32.06 శాతం	3.75 శాతం	3.73 శాతం	2.72 శాతం

- 2023-24, 2024-25 సంవత్సరాల వానకాలంలో వరి ప్రధాన పంటగా నిలిచింది. స్థూల విత్తన విస్తీర్ణంలో వరుసగా 46.89 శాతం, 47.84 శాతం ఆక్రమించింది. పత్తి అదేకాలంలో 31.95 శాతం నుంచి 32.06 శాతానికి పెరిగింది.

యాసంగిలో ప్రధాన 5 పంటల కింద స్థూల విత్తన ప్రాంతం 2023-24, 2024-25 (మొత్తం విత్తన విస్తీర్ణంలో)

సం..	వరి	మక్కలు	శనగలు	వేరుశనగ	మినుములు
2022-23	76.66 శాతం	8.71 శాతం	4.87 శాతం	3.13 శాతం	0.60 శాతం
2023-24	75.61 శాతం	9.80 శాతం	3.47 శాతం	2.96 శాతం	0.52 శాతం